

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 291 | పేజీలు - 08 | వెల - 05/- | శనివారం 17-10-2026

# ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం

## తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,

**తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు.బీఎల్వో (బూత్)లు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు.**



ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.





### వాళ్లంతా నీ స్నేహితులే కదా..

## రాహుల్ గాంధీకి ఖర్గే చురకలు..

కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఖర్గే సరదాగా స్పందించారు. మాజీ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ వంటి నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన ఆ నేతలంతా ఒకప్పుడు రాహుల్ గాంధీకి స్నేహితులేనని గుర్తుచేస్తూ ఖర్గే చమత్కరించారు యువజన కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ)కు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలతో రాహుల్ గాంధీ గురువారం సమావేశమయ్యారు.

2



### ఎలాన్ మస్క్‌పై ఒవైసీ ఫైర్..

## భారత్‌ను విదేశీయులు శాసించలేరని వ్యాఖ్య

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తాము ఎంతగానో వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఒక విదేశీ బిలియనీర్ భారత్ అంతర్గత విధానాలను, రాజకీయ నిర్ణయాలను ప్రశ్నించడాన్ని లేదా శాసించడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. స్టార్‌లింక్ వాణిజ్య కార్యకలాపాల ప్రారంభంపై టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్ర ప్రభుత్వం మధ్య నడుస్తున్న వివాదంపై ఒవైసీ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2




2

### ఢిల్లీలో నిరసనలు..వ్యాపార

## నష్టాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు, నిరసనల కారణంగా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. సీజేపీ తలపెట్టిన నిరసనల నేపథ్యంలో సెంట్రల్ పార్క్‌ను మూసివేయాలని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (చీఐవీజ) ఆదేశాలు జారీ చేయడం, దీనివల్ల భారీగా వ్యాపార నష్టాలు వస్తాయని ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది.

### డిండి ఎత్తిపోతల పథకాన్ని

## రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ



2

పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈరోజు(శుక్రవారం) పాలమూరు-రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్ట్‌లపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కుర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు.



2

## పోటీకి భయపడేది లేదు.. మస్క్‌కు రిలయన్స్ కౌంటర్

## సింగరేణి కార్మికులు చనిపోతే పట్టించుకోని కేసీఆర్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు.



2

### నన్ను కిరాయి మనుషులతో కేటీఆర్

## తిట్టిస్తున్నారు.. కవిత ధ్వజం

మాజీ మంత్రి కేటీఆర్ సింగరేణి సభలో కార్మికుల సమస్యల కంటే రాజకీయాలే ఎక్కువగా మాట్లాడారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆయనకు సింగరేణి సమస్యలు తెలియదని ఎద్దేవా చేశారు.

ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పోరాటం చేయాల్సిన బీఆర్ఎస్ సభలు పెట్టి షో ఆఫ్ చేస్తోందని సెటైర్లు గుప్పించారు. అది కార్మిక గర్జన కాదని.. కేటీఆర్ గర్జన అని వ్యంగ్యంగా మాట్లాడారు.

2



# నంద్యాలలో ఎస్‌డీపీఐ నుంచి టీడీపీ లోకి భారీ చేరికలు.

**టీడీపీ కండువా కప్పుకున్న ఎస్‌డీపీఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ జీలాన్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్



ఇండియా (ఎస్‌డీపీఐ) నుంచి పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎస్‌డీపీఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ జీలాన్ తెలుగుదేశం పార్టీలో చేరగా, మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ నంద్యాల అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహబూబ్ జీలాన్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి మద్దతుగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ చేరికతో నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్ పాల్గొన్నారు.

# భక్తుల మన్ననలు పొందాలి: చైర్మన్





మహానంది, పల్లె వెలుగు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల మంచిగా ప్రవర్తించి వారి మన్ననలు పొందాలని చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యాలు గురించి అక్కడ పని చేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తాగునీరు వాటర్ ప్లాంట్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..దసరా ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని చేయాలన్నారు.భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పోలీస్ స్టేషన్లో మహానందిలోని లాడ్జిల యజమానులతో ఎస్సై ఎల్.శివాంజల్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ..మైనర్లకు రూములు ఇవ్వరాదన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో రూముల కోసం వచ్చే వారివి తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని వారి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జిల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి దేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి

గడివేముల:మండల కేంద్రం గడివేముల లోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం నాడు శ్రీ మత్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వసంత లక్ష్మి ఆశ్వయుజ శుద్ధ షష్టి మూలా నక్షత్రము శ్రీ సరస్వతి దేవి అష్టోత్తర పుష్పార్చన నిర్వహించారు. అమ్మవారికి వడి బియ్యం సమర్పించి అనంతరం మహామంగళ హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంత లక్ష్మి మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజున సరస్వతీ దేవి పూజ చేస్తారన్నారు. మహిషాసుర వధలో భాగంగా అతడి సైన్యంలోని శు





భడనే రాక్షసుణ్ణి మహా సరస్వతి మట్టుబెట్టిందని పురాణాల్లో ఉందని, వేదకాలం నుంచి సరస్వతీ దేవి ఆరాధన భారతదేశంలో ముఖ్యంగా హిందూ ధర్మంలో ఒక భాగమైందనీ గుర్తు చేశారు. ఈ రోజున సరస్వతి రూపంలో ఉన్న అమ్మవారిని పూజించే వారికి చదువులతో పాటు సకల భాగ్యాలూ కలుగుతాయని భక్తుల విశ్వాసం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన గుప్తా, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

- **నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.**
- **నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 52 వార్డులకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 16, 17, 18 తేదీల్లో నిర్వహించబడుతుంది. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు ఈ సమయపాలనను తప్పనిసరిగా పాటించి, నిర్ణీత సమయంలో తమ నామినేషన్లను సమర్పించాలి.




నామినేషన్ల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు, వార్డుల వారీగా సంబంధిత గదుల వివరాలను తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ వార్డుకు కేటాయించిన గదిని సులభంగా గుర్తించి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

భద్రతా పరంగా నామినేషన్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రమే లోపలికి అనుమతించబడతారు. అంటే, ఒక్కో నామినేషన్‌కు అభ్యర్థితో కలిపి మొత్తం ముగ్గురికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, క్రమబద్ధంగా జరిగేలా పోలీసు శాఖ తగిన భద్రతా చర్యలు చేపట్టింది. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు శాఖకు సహకరించాలని, నిబంధనలు పాటిస్తూ నామినేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసుకోవాలని పోలీసు శాఖ సూచించింది.

# దోపిడీ కేసును కేవలం 24 గంటలలో ఛేదించిన కోవెలకుంట్ల పోలీసులు.

**ముద్దాయిల అరెస్టు నగదు స్వాధీనం.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. 14.10.2026 వ




తేదీన కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్లదుర్తి గ్రామం దాటిన తర్వాత కొత్తగా నిర్మాణంలో ఉన్న టోల్గేట్ దగ్గర జరిగిన దోపిడి కేసులో ముద్దాయిలను నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా పర్యవేక్షణలో కోయిలకుంట్ల ఇన్స్పెక్టర్ పి.హనుమంతు నాయక్, కోయిలకుంట్ల ఎస్సై పి. మల్లికార్జున రెడ్డి వారి సిబ్బంది సహాయంతో 16.10.2026 తారీఖున ఉదయం 11 గంటలకు దోపిడీకి పాల్పడిన నలుగురు వ్యక్తులను మరియు దోపిడీకి ఉపయోగించిన ఒక మోటార్ సైకిల్ ను, 4 సెల్ ఫోన్ లు, మరియు ఒక హెల్మెట్ ను స్వాధీనం చేసుకుని వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకొనడం జరిగింది.

కేసు వివరాలు

14.10.2026వ తారీఖున ఉదయం సుమారు 9:30 గంటలకు ఉయ్యాలవాడ మండలం పెద్దయమ్మనూరు గ్రామానికి చెందిన ఫిర్యాదురాలు సాన లక్ష్మీదేవి తన మరిది వెంకట్రాముడు మామ నరసింహుడు ముగ్గురు మోటార్ సైకిల్ లో పెద్దయమ్మనూరు గ్రామం నుండి కోవెలకుంట్లకి భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకుగాను రూ.7,05,000/- రూపాయలు నగదును బ్యాగులో తీసుకొని వస్తూ ఉండగా కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్లదుర్తి గ్రామం దాటిన తర్వాత కొత్తగా నిర్మాణంలో ఉన్న టోల్గేట్ దగ్గర చేరుసరికి వెనకవైపు గుల్లదుర్తి వైపు నుండి ముగ్గురు నిందితులు మోటార్ సైకిల్ పైన వచ్చి వెంబడించి అడ్డగించడానికి ప్రయత్నించి మోటార్ సైకిల్ మీద కూర్చొని ఉన్న లక్ష్మీదేవి వద్ద ఉన్న నగదు బ్యాగును లాక్కొని వెళ్లిపోవడం జరిగింది. ఫిర్యాదిదారు లక్ష్మీదేవి కింద పడగా వీపు పైన, చేతులు కాళ్లకు రక్త గాయాలు అయినవి. ఆమెను చికిత్స నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కోయిలకుంట్లకు తరలించడం జరిగింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్లో దోపిడీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోవెలకుంట్ల సీఐ పి.హనుమంతనాయక్ దర్యాప్తు చేయడం జరిగింది.

నిందితుల వివరాలు .

1. బొబ్బేరి రాఘవేంద్ర ఏ రఘు, 45 సంవత్సరాలు, తండ్రి పుల్లన్న, కులం-యాదవ, సొంత ఊరు గుండ్లకుంట్ల గ్రామం, పెద్దముడియం మండలం, కడప జిల్లా. (ఇతని పై 3 దొంగతనం కేసులు ఒక కొట్లాట కేసు కలవు).
2. ముల్లా నాగిరెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు, తండ్రి ముల్లా రామసుబ్బారెడ్డి, కొండపల్లి గ్రామం ఉయ్యాలవాడ మండలం నంద్యాల జిల్లా.(ఇతని పై ఒక దొంగతనం కేసు కలదు).
3. గొగ్గాటి వంశీ రెడ్డి, 25 సంవత్సరాలు, తండ్రి తిమ్మారెడ్డి, కొండపల్లి గ్రామం, ఉయ్యాలవాడ మండలం, నంద్యాల జిల్లా. (ఇతని పై ఒక దొంగతనం కేసు కలదు).
4. మోర బోయిన చంద్రమౌళి ఏ చంద్ర, వయస్సు 36 సంవత్సరాలు, తండ్రి గోపాల్, పెద్దయమ్మనూరు గ్రామం, ఉయ్యాలవాడ మండలం, నంద్యాల జిల్లా. (ఇతని పై ఒక హత్య కేసు, 3 దొంగతనం కేసులు ఒక కొట్లాట కేసు కలవు).

స్వాధీనం చేసుకున్న సొమ్ము వివరాలు

1.3 సెల్ ఫోన్లు

2.నగదు రూ.6,17,000/- మరియు దోపిడీ డబ్బుతో కొన్న ఒక సెల్ ఫోన్ విలువ రూ .36,000/-

మొత్తం, రూ.6,53,000/- 3.పల్సర్ కంపెనీ మోటారు సైకిల్. 4.ఒక హెల్మెట్ . ఈ కేసులో దోపిడీ జరిగిన వెంటనే కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.హనుమంత నాయక్ , కోయిలకుంట్ల ఎస్ఐ పి.మల్లిఖార్జున రెడ్డి, వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాగన్న, సజ్జత్ అలీ, కానిస్టేబుల్ మాలిక్, సుధాకర్ ,మహిళ కానిస్టేబుల్ షాహిన తో పాటు వెంటనే నేర స్థలానికి వెళ్ళి నేర స్థలంలో విచారించుకొని దర్యాప్తును వేగంగా చేసి ఫిర్యాదురాలు గ్రామం నుండి ఎలా వచ్చినది, నిందితులు ఏ విధంగా వచ్చింది పరిశీలించి నేరము జరిగిన ప్రదేశం నుండి ముద్దాయిలు వెళ్ళిన మార్గంలో సిసి కెమెరాలను పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేవలం 24 గంటలలో నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకొనడమైనది. నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన వారిని అడిషనల్ ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఎన్ఓసీల జారీలో వివక్ష, అభ్యర్థుల ఆందోళన.

**-నంద్యాల మున్సిపల్ కమిషనర్ తీరుపై వైకాపా, స్వతంత్ర అభ్యర్థుల మండిపాటు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన వేళ, నంద్యాల పురపాలక సంఘంలో అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులకు మున్సిపల్ కార్యాలయం నుండి జారీ చేయాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లను ఇవ్వడంలో కమీషనర్ కావాలనే అలసత్వం వహిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**లిఅధికార పార్టీకి ఒకలా... ఇతరులకు మరొకలా?లి**

మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు అనుకూలంగా వ్యవహరిస్తూ, వారికి ముందస్తుగానే ఎన్ఓసీలను మంజూరు చేశారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో వైకాపా, ఇండిపెండెంట్ అభ్యర్థులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎన్ఓసీలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





నామినేషన్ల ప్రక్రియ దాఖలుకు కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉందని, ఈ తక్కువ సమయంలో ఎన్ఓసీలు జారీ చేయకపోతే తాము పోటీ రేసు నుండి తప్పుకోవాల్సి వస్తుందని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారుల పక్షపాత వైఖరి వల్ల తమ ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలుగుతోందని వాపోతున్నారు.

ఈ పరిస్థితిపై జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష వైఖరిని నిలదీసి, పోటీ చే య ా ల న ు క ు న ే అభ్యర్థులందరికీ ఎలాంటి వ్యత్యాసం లేకుండా వెంటనే ఎన్ఓసీలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా ఆదేశాలతో

## అభ్యర్థుల ఎంపిక పై టీడీపీ కసరత్తు

**-ఆన్ లైనులో జనసేన దరఖాస్తులు**

కేటాయించారు. ఈ మూడు గ్రామాలలో గ్రామపంచాయతీలకు సంబంధించి సర్పంచి







బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 16: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు టిడిపి కసరత్తు ప్రారంభించింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం టిడిపి నాయకులు బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. అన్ని గ్రామాల నుండి కార్యకర్తలను నాయకులను పార్టీ కార్యాలయానికి రప్పించుకొని వారి అభిప్రాయాలను తెలుసుకుని ప్రయత్నం చేస్తున్నారు. ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న కార్యకర్తలు నాయకుల పేర్లను సేకరించే పనికి పూనుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్ష స్థానం బలహీన వర్గాలకు చెందిన మహిళకు కేటాయించడం జరిగింది. కడమల కాల్వ, సంత జుటూరు, లింగాపురం ఎంపీటీసీ స్థానాలు బీసీ మహిళలకు నాయకులు పోటీ చేసేందుకు ఉత్సాహం కనపరుస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ నాయకులు నాయకుల నుండి సేకరించిన సమాచారాన్ని ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి సమర్పించనున్నారు. శనివారం మధ్యాహ్నం నాటికి మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఎమ్మెల్యే ఎంపిక చేయనున్నట్లుగా తెలుస్తోంది. జడ్పిటిసి స్థానానికి పోటీ చేసేందుకు పార్టీకి సంబంధించి ఆరుగురు పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లుగా సమాచారం. జెడ్పిటిసి స్థానానికి సంబంధించి అభ్యర్థి ఎంపిక కూడా శనివారం తేలనున్నది . పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జెడ్పిటిసి స్థానానికి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తానని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి రెండు రోజుల క్రితమే ఈ విషయంపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని బిజ్జం కలిసి తనకు సహకారం అందివ్వాలని కోరనున్నట్లుగా సమాచారం.

పదవులకు పోటీ చేసేందుకు గాను చాలామంది నాయకులు పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

**జనసేన పిలుపుతో పార్టీ కార్యకర్తలు బిజీ**

ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే విషయంలో ఉత్సాహంగా ఉన్న యువకులు దరఖాస్తులు పంపుకోవాలని జనసేన పార్టీ మంగళగిరి కార్యాలయం నుండి అయిదు రోజులు క్రితమే కార్యకర్తలకు ఆదేశాలు అందాయి. పోటీ చేసే అభ్యర్థులు ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జనసేన పార్టీ ఆదేశించడంతో, తమ పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకునే విషయంలో జనసేన నాయకులు బిజీగా ఉన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని జనసేన సైనికులకు కూడా మంగళగిరి పార్టీ ఆఫీసు నుండి ఆదేశాలు వెలువడ్డాయి. మండలంలోని జనసేన నాయకులు కూడా తమ పేర్లను నమోదు చేసుకోవడంలో బిజీగా ఉన్నారు.

# వైసీపీ గొడ్డలి ముఠా హింసా సంస్కృతికి నిదర్శనం

**పుంగనూరు, రాయచోటి ఘటనలపై మండిపడ్డ కమ్మరి పార్వతమ్మ**

**ఓటమి భయంతోనే నామినేషన్ల అడ్డగింత, దాడులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజు నుంచే వైసీపీ శ్రేణులు భయోత్పాతం సృష్టిస్తూ తమ ఫ్యాక్షన్ సంస్కృతిని బయటపెట్టుకుంటున్నాయని ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుంగనూరు, రాయచోటి, తిరుపతి తదితర ప్రాంతాల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని ఆమె మండిపడ్డారు.

శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లోనే స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదనే భయంతో పొరుగు రాష్ట్రాల నుంచి రౌడీలను రప్పించి దాడులకు తెగబడుతున్నారని



విమర్శించారు. కూటమి అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పత్రాలు చించివేయడం, దాడులకు పాల్పడటం, అధికారులను బెదిరించి గతంలో మాదిరిగానే దొంగ ఏకగ్రీవాలు చేసుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. పజాబలం, సంక్షేమం, అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఎవరిపైనా దాడులు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కనీసం డిపాజిట్లు కూడా దక్కవనే భయంతోనే వైసీపీ శ్రేణులు ఈ విధ్వంసాలకు పాల్పడుతున్నాయని అన్నారు. ఇది గత ఐదేళ్ల నాటి అరాచక పాలన కాదని, చట్టబద్ధంగా నడుస్తున్న ప్రజా ప్రభుత్వమని హెచ్చరించారు. అల్లర్లకు పాల్పడే వారు ఎంతటి స్థాయిలో ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం వంటి పథకాల అమలుతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అచంచలమైన నమ్మకం ఏర్పడిందన్నారు. అధికారులు వైసీపీ కుట్రలను ఉక్కుపాదంతో అణచివేసి, ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పుతో వైసీపీ ఫ్యాక్షన్ సంస్కృతికి శాశ్వతంగా సమాధి కట్టడం ఖాయమని పార్వతమ్మ జోస్యం చెప్పారు.

# హింస ద్వారా స్థానిక ఎన్నికలను అడ్డుకోవాలని గొడ్డలి పార్టీ కుట్రల చేస్తుంది

**....ఎన్నికలు జరగకుండా వైసీపీ ముఠా తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ లో అల్లర్లకు తెగబడుతోంది**

**....చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అల్లర్లు సృష్టించాలని చూసే వారిపై కఠిన చర్యలు**

**....ఎంపీ బస్తిపాటి నాగరాజు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పై జరిగిన దాడులను ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్రంగా ఖండించారు... హింస ద్వారా స్థానిక ఎన్నికలను అడ్డుకోవాలని గొడ్డలి పార్టీ కుట్రల చేస్తుందని మండిపడ్డారు.. పుంగనూరు, రాయచోటి, తిరుపతిలో జరిగిన దాడులు వైసీపీ పార్టీ హింస సంస్కృతికి నిదర్శనమని, ఓటమి భయంతో తొలి రోజు నుంచే దాడులు, హింసతో భయాందోళన సృష్టించాలని పన్నాగాలు పన్నుతోందన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో ఎన్నికలు జరగకుండా వైసీపీ ముఠా తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ లో అల్లర్లకు తెగబడుతోందని ఆరోపించిన ఎంపీ, గొడ్డలి పార్టీ కుట్రలను అధికారులు



గట్టిగా అడ్డుకోవాలని కోరారు.. వైసీపీ నేతలే దాడులకు పాల్పడి, వారే తమ పై దాడులు చేసారని చెప్పుకోవడం విడ్డురంగా ఉందని, ప్రజా బలం , సంక్షేమం, అభివృద్ధి అజెండాతో నేరుగా ప్రజల ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ఎవరి మీదా దాడులు చేయాల్సిన అవసరం లేదన్నారు.. ఇక చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అల్లర్లు సృష్టించాలని చూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు..

# దొర్నిపాడు ఎస్ఐగా వరప్రసాద్ బాధ్యతలు

**బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ వరప్రసాద్**




దొర్నిపాడు అక్టోబర్ 16 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు ఎస్ఐగవరప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆళ్లగడ్డ రూరల్ నుంచి బదిలీపై దొర్నిపాడుకు వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ నుకర్నూలు వీఆర్కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్ మాట్లాడుతూశాంతిభద్రతల పరిరక్షణే తన ధ్యేయం అన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజలు ప్రశాంతఎన్నికలకుసంహకరించాలనికోరారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపి పరిచయం చేసుకున్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు సిద్ధి సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడులింగుట్లనాయుడులు ఎస్సై ని కలిసి అభినందనలు తెలిపారు

# టీడీపీలోకి వైఎస్సార్సీపీ నేతల భారీ చేరిక

**గౌరు చరితారెడ్డి సమక్షంలో పచ్చజెండా కప్పుకున్న 50 కుటుంబాలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ పరిధిలోని 45వ వార్డు శివప్ప నగర్కు



చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా వెంకటరెడ్డి దంపతులు, యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ నేత కడమంచి రామారావుతో పాటు సుమారు 50 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గౌరు దంపతులు, గౌరు జనార్దన్ రెడ్డి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ విధానాలకు ఆకర్షితులై వీరంతా పార్టీలో చేరినట్లు నేతలు పేర్కొన్నారు. పార్టీకి నిరంతరం అండగా ఉండే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పార్టీలో చేరిన వారిలో చిన్న సుంకన్న, తాటికొండ మారన్న, బాధిగా మారెప్ప, పెద్ద సుంకన్న, హనుమంత్, ఎల్లప్ప, ముగ్గు గోవిండ్, శాంతరాజు, మహేష్, డొక్కా ఈరన్న, డొక్కా జమ్మయ్య, బదిగ పెద్దూరు, కొంద్ర ఎల్లప్ప, ఆంపయ్య, ఎల్లమ్మ, మారెమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, నాయకులు ప్రభాకర్ యాదవ్, రవి ప్రకాశ్ రెడ్డి, జంగాల సుంకన్న, అర్బన్ మహిళా నాయకురాలు రాములమ్మ, బుల్లెట్ సుంకన్న, ఎల్లప్పతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఆర్వోగా నాగరాజు బాధ్యతలు

దొర్నిపాడు అక్టోబర్ 15 పల్లె వెలుగు దొర్నిపాడుమండల ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్గా నాగరాజును నియమిస్తూ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజకుమారి గణియా ఉత్తర్వులు ఇచ్చినట్లు శుక్రవారం ఎంపీడీఓ సావిత్రి తెలిపారు. ఈయన హార్టీకల్చర్ ఏడీఏగవిధులునిర్వహిస్తారన్నారు. గతంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్గా గోవిందనాయక్ । ఉండే వారనిఆయన ఆరోగ్య సమస్యల కాణంగా ఆర్ ఓ గా నాగరాజుకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తణ నియమావళిని ప్రజలు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులు పాటించాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే కాటసానిని కలిసిన వైఎస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థులు

**శాలువాలు, పూలమాలలతో ఘన సత్కారం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులుగా ఎన్నికైన



పలువురు నాయకులు, మహిళా ప్రతినిధులు శుక్రవారం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిని, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కాటసాని నివాసంలో నేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు నాయకులను శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వార్డుల పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి నూతన ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవార్ల సన్నిధిలో నిత్యం భక్తితో భజన ఏర్పాటు



దొర్నిపాడు అక్టోబర్ 16 పల్లె వెలుగు న్యూస్ శరన్నవరాత్రోత్సవాలసందర్భంగమండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో కొలువుదీరిన చౌడేశ్వరి దేవి ,అంకాలమ్మ దేవత,గంగాభవాని దేవి అమ్మ వార్ల సన్నిధిలో గ్రామ ప్రజలు నిత్యం భక్తితో భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అంకాలమ్మ భజన సంఘం సభ్యులు రాజు కాశయ్య ,వెంకటరామయ్యలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొర్నిపాడు గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు ప్రతి సంవత్సరం అమ్మవారిని ఏర్పాటు చేసివివిధ రకాల రూపాయలతో అమ్మవారిని అలంకరించినవరాత్రిఉత్సవాలనుఘనంగానిర్వహించేవారు,కానీప్రస్తుత సంవత్సరం అమ్మవారి ఏర్పాట్లు లేకపోవడంతో గ్రామానికి చెందిన అంకాలమ్మ భజన భక్తి మండలి వారు నవరాత్రులలో ప్రతిరోజు నిత్యం అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలు నిత్య దీపారాధనలు



చేస్తూ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు హార్మోనిస్టు అక్కల శివయ్య తెలిపారు సకాలంలో వర్షాలు పడక పంటలు పండగ ప్రజలు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అమ్మవార్ల సన్నిధిలో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అమ్మవారి కృపకు పాత్రులుకావాలనిఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు వర్షాలు పడి బంగారు పంటలు పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని తలంపుతో భజన ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు నిత్యం జరిగే భజన కార్యక్రమానికిదాతలుఅల్పాహారంఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్‌పై కత్తితో దాడి..

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండల పరిధిలోని సుల్తాన్‌పురం గ్రామంలో ఆటో డ్రైవర్



భాషాపై కత్తితో దాడి జరిగినట్లు సమాచారం. జి. కోలప్ప తండ్రి హనుమంతు అనే వ్యక్తి మద్యం సేవించి, ఆటో డ్రైవర్ భాషాపై కత్తితో దాడి చేసినట్లు స్థానిక సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మద్యం మత్తులో కత్తి పట్టుకుని గ్రామంలో సంచరిస్తున్నట్లు చెబుతున్న దృశ్యాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చిత్తూరులో జరుగుతున్న రాష్ట్రస్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణ కార్యక్రమాలలో నంద్యాల రెడ్ క్రాస్ తరపున శిక్షణలో పాల్గొన్న నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల అద్భుత ప్రదర్శన.

పల్లె వెలుగు చిత్తూరు జిల్లా. ఈనెల 14, 15, 16 నుండి చిత్తూరులోని శ్రీ విజయం




విద్యాసంస్థల ఆవరణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణ శిబిరాలలో నంద్యాల రెడ్ క్రాస్ తరపున హాజరైన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు నరసింహ, లక్ష్మీదేవి, రవి కిరణ్, స్పందన పలు శిక్షణ అంశాలలో అద్భుతంగా రాణిస్తున్నారని రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.
నంద్యాల రెడ్ క్రాస్ తరపున రాష్ట్రస్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణ తరగతులకు హాజరు కావడానికి అత్యుత్తమ ప్రతిభ ఉన్న విద్యార్థులను అందించిన శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి కి నంద్యాల రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . అక్కడ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులతో నంద్యాల జిల్లాలో యూత్ రెడ్ క్రాస్ అభివృద్ధికి వారి సేవలను వినియోగించుకుంటామని తెలిపారు.

## బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికలు: ఇద్దరు అభ్యర్థుల నామినేషన్



పల్లెవెలుగు బేతంచెర్ల అక్టోబర్ 16:- బేతంచెర్ల నగర పంచాయతీ ఎన్నికల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తొలి రోజైన శుక్రవారం నాడు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 14వ వార్డు (ఎస్టీ జనరల్) వై. ఎల్లయ్య 23వ వార్డు (బీసీ జనరల్) వి. సుబ్బరాయుడు (లంకా సుబ్బరాయుడు) సిపిఎం పార్టీ అభ్యర్థులుగా వీరిద్దరూ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

## స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**-స్ట్రాంగ్ రూమ్‌లు, పంపిణీ, స్వీకరణ, కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి.**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి.**

ఆదోని (పల్లె వెలుగు): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.
శుక్రవారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎమ్మిగనూరు మండలం బానవాసి గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయం, ఎమ్మిగనూరు పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, సిబ్బంది రాకపోకలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు, భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ, విధులు ముగించుకుని తిరిగి వచ్చే సిబ్బంది నుంచి సామగ్రి స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా తగిన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.

రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఎన్నికల సిబ్బంది ఎలాంటి గందరగోళానికి గురికాకుండా రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను సూచించే బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది తరలింపునకు వినియోగించే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తు రూట్ ప్లాన్ సిద్ధం చేయాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను గుర్తించాలని



ఆదేశించారు. కేంద్రాల వద్ద రద్దీ నియంత్రణకు బ్యారికేడింగ్ ఏర్పాటు చేసి, సిబ్బంది సులభంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భద్రతా ఏర్పాట్లలో రాజీ వద్దు

ఎన్నికల సామగ్రిని భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్టమైన భద్రత కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రవేశ ద్వారాలు, కీలక ప్రాంతాల్లో తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు.
కౌంటింగ్ కేంద్రాల్లో టేబుళ్లను క్రమబద్ధంగా ఏర్పాటు చేసి, ఓట్ల లెక్కింపు ప్రక్రియ స్పష్టంగా కనిపించేలా చూడాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు నిబంధనల ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలని, వారి ప్రవేశానికి వేర్వేరు మార్గాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి తరలింపునకు ప్రత్యేక మార్గం సిద్ధం చేసి, కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ఎన్నికల విధులకు వచ్చే సిబ్బందికి తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, కేంద్రాల్లో తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.
ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీవో అరుణ దేవి, ఆదోని అడిషనల్ ఎస్పీ జయ శర్మ, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, డీఎస్పీ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఎమ్మిగనూరు ఉప తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, సంబంధిత ఎన్నికల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలులో టీడీపీకి షాక్..
## వైఎస్సార్‌సీపీలోకి నగర ఉపాధ్యక్షుడు రామయ్య

**ఎస్వీ మోహన్ రెడ్డి సమక్షంలో ఫ్యాన్ నీడకు 100 మంది కార్యకర్తలు**
**కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోర వైఫల్యం: ఎస్వీ విమర్శ**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ నగర ఉపాధ్యక్షుడు రామయ్యతో పాటు సుమారు 100 మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి నివాసంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి ఎస్వీ మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. అర్హులైన పేదలకు కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేస్తూ, రాబోయే కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, పార్టీ రాష్ట్ర టీయూసీ ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో కూడా పలువురు నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మునిస్వామి, రాజు, శ్రీపతి, మోహన్, ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై కర్నూలు ఎస్పీ
## విక్రాంత్ పాటిల్ క్షేత్రస్థాయి పరిశీలన

**ఎమ్మిగనూరు పరిధిలోని స్ట్రాంగ్ రూమ్‌లు, పోలింగ్ కేంద్రాల తనిఖీ**
**పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం ఆయన ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని పలు కీలక ప్రాంతాల్లో విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.
ముందుగా ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ, అనంతరం బనవాసి సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పట్టణంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక



పాఠశాల, వెంకటాపురం, ఆది ఆంధ్ర పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.
ఎమ్మిగనూరు గ్రామీణ పరిధిలోని కడిమెట్ల, ఎర్రకోట వంటి సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించి అక్కడి శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మిగనూరు డీఎస్పీ కార్యాలయంలో సబ్ డివిజన్ స్థాయి అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సీఐ చిరంజీవి, టౌన్ సీఐ కంబగిరి రాముడు, టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రకటనలపై ప్రత్యేక నిఘా - పెయిడ్ న్యూస్‌పై కఠిన పర్యవేక్షణ.

**మీడియాలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలనకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు.**

**ఎన్నికల వ్యయాల్లో రాజకీయ ప్రకటనల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలి.**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు నిర్వహించనున్న రెండో సాధారణ ఎన్నికలు-2026 నేపథ్యంలో రాజకీయ ప్రకటనలపై పటిష్ట పర్యవేక్షణ చేపట్టేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ ప్రకటనలు, వార్తా కథనాల రూపంలో ప్రచురితమయ్యే ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌లను గుర్తించి పర్యవేక్షించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత అని వివరించారు. జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ గనోరే ఛైర్మన్‌గా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివశంకర్ సభ్యుడిగా, జిల్లా సమాచార



పౌర సంబంధాల అధికారి జె. మల్లికార్జునయ్య సభ్యుడిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. వివిధ మాధ్యమాల్లో రాజకీయ ప్రకటనలపై నిఘా జిల్లాలోని వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాల్లోని ఆడియో-విజువల్ డిస్‌ప్లేలు, ఈ-పేపర్లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ సందేశాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే రాజకీయ ప్రకటనలను కమిటీ నిరంతరం పరిశీలిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వార్తా కథనాల ముసుగులో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలను గుర్తించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు.

పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అనుకూలంగా లేదా ప్రతికూలంగా ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలను గుర్తించడంతో పాటు, అభ్యర్థుల తరఫున ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జరిగే రాజకీయ ప్రకటనలను కమిటీ పర్యవేక్షిస్తుందని కలెక్టర్ వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించి, అభ్యర్థులకు నోటీసులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభ్యర్థులు వాస్తవంగా చేసిన ఎన్నికల ప్రచార వ్యయాలకు సంబంధించిన వివరాలను సమర్పించని సందర్భాల్లో, నిర్ధారించిన ప్రామాణిక రేట్ల ఆధారంగా ప్రకటనల వ్యయాన్ని అంచనా వేసి, నిబంధనల ప్రకారం సంబంధిత అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలో నమోదు చేసేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని మీడియా సంస్థలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలని, రాజకీయ ప్రకటనలు మరియు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అంశాల్లో నిబంధనలను ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పీఏడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం.

**అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం డా. శ్రీకాంత్ రాజు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. శుక్రవారం నంద్యాల లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని




సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగ తాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ డిజీయం సంతోష్ కుమార్, యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మేనేజర్ సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంది వాహనంపై కాత్యాయని దుర్గగా కామేశ్వరి అమ్మవారు

మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో వాహనంపై కాత్యాయని దుర్గగా శ్రీ






దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ కామేశ్వరి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం దాతలచే యాగశాలలో హోమం,పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేద పండితులు, రుత్వికులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కళ్యాణ మండపంలో సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ అధికారులు నిర్వహించారు. రాత్రి సమయంలో నంది



కామేశ్వరి అమ్మవారిని అలంకరించి మాడవీధుల వెంట గ్రామ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి,ఏఈవో మధు,ఆలయ అధికారులు, వేద పండితులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు.. మంత్రి టీజీ భరత్

**-కర్నూలులో వైసీపీ నాయకుడు రంగాతో పాటు పలువురు టీడీపీలో చేరిక**

**-ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 30వ వార్డుకు



చెందిన వైసీపీ నాయకుడు రంగా ఆయన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, పలువురు నాయకులు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే మంచి వ్యక్తులకు మాత్రమే పార్టీలో అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి, ఆ తర్వాత పార్టీకి దూరమైన నాయకులు తిరిగి సొంత గూటికి చేరుతున్నారని పేర్కొన్నారు. మంత్రి టీజీ భరత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాను తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు రంగరాజు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మురళి, రవి, బాబు, మల్లికార్జున, రాజశేఖర్ రెడ్డి, తిలక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, 30వ వార్డు ఇన్‌చార్జి రాజశేఖర్, బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో వసతి గదుల నిర్మాణానికి విరాళం



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న నంది సదనం విశ్రాంతి భవనంలో ఒక డీలక్స్ గది నిర్మాణానికి భక్తులు విరాళం అందజేసినట్లు ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ. నంద్యాలకు చెందిన గుండె వ్యాధి,స్త్రీ వ్యాధి డాక్టర్లు ఎం.మురళి కృష్ణ,తనూజ దంపతులు రూ.10 లక్షలు భక్తితో అందజేశారన్నారు.దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివార్ల దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఈవో కోరారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, వేద పండితులు రవిశంకర అవధాని పాల్గొన్నారు.

# టీడీపీలోకి వడ్డెర సంఘం నేతల భారీ చేరిక

**ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య సమక్షంలో చేరికలు**

**పసుపు కండువా కప్పుకున్న 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో 25వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీకి భారీ ఊపు





లభించింది. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య సమక్షంలో వడ్డెర సంఘం ప్రముఖ నాయకులు, మహిళా నేతలు సుమారు వంద మందికి పైగా టీడీపీలో చేరారు. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి ముఖ్య నేతలు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో మహిళా సంఘం అధ్యక్షురాలు జి.వి. చంద్రికమ్మ, మహిళా నాయకురాళ్లు బత్తుల నాగమల్లి, ఇటిగోటి లక్ష్మీదేవిలతో పాటు వడ్డెర సంఘ ప్రముఖ నేతలు దేరంగుల సర్వేశ్వర బాబు, ఇ. తరపతయ్య, చింతలపల్లి లక్ష్మీకాంత్, పి. రాఘవేంద్ర, పల్లపు శంకర్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎల్. బండ రవి, చల్లా వెంకటేశ్వర్లు, ఎల్ల శివుడు, రామకృష్ణ, జానకి రాముడు, వరప్రసాదరావు, మద్దిలేటి, ఆకాష్ రాజ్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వైస్సార్సీపీ కార్యకర్త కుమారుల వివాహ కార్యక్రమం నకు హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 16,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం



శింగనపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త పోతుల మునిరాజు కుమారుల విజయ్,సురేంద్రబాబు ల వివాహం శింగనపల్లె గ్రామ సి ఎస్ ఐ చర్చి నందు జరుగు వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి .

## శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి సేవలో బిసి రాజారెడ్డి



బనగానపల్లె, అక్టోబర్ 16,పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్ర ఉత్సవాల్లో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి పాల్గొన్నారు. నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి చౌడేశ్వరి మాతను దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న బిసి రాజారెడ్డికి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు బిసి రాజారెడ్డికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి గురించి, కళ్యాణ మండపం నిర్మాణం వివరాలను బిసి రాజారెడ్డికి వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నుసి లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి , వెంగన్న పాల్గొన్నారు.

## యాగంటి దేవస్థానం నకు భక్తుల విరాళం



బనగానపల్లె, అక్టోబర్ 16,పల్లెవెలుగు మండలం లోని యాగంటి శ్రీఉమామహేశ్వర స్వామి దేవస్థానమునకు హైదరాబాద్ ఎా స్ ౖ వ ా ్య ల ి రాఘవేంద్రకుమార్, పల్లవి దంపతులు దేవస్థానమునకు రూ.10,116 లు ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి మరియు చైర్మన్ బండి మౌలీశ్వర రెడ్డి కీ అందజేయడం జరిగినది. దాతకు ప్రత్యేక పూజలు జరిపించి వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, అందజేయడం జరిగినది.

## కాత్యాయని అలంకరణ లో శ్రీ చౌడేశ్వరి అమ్మవారు



బనగానపల్లె, అక్టోబర్ 16,పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవములలో ఆరవ రోజు ఉదయాన్నే సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి ప్రాతః కాలాది విశేష పూజ,అష్టైశ్వర్య మహా మంగళ నిరాజనం తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది. అనంతరం యాగశాల నందు చండీపారాయణశీ, అవాహిత పూజ, దేవీసూక్త పారాయణశీ చెయ్యడం జరిగినది. ఆరవ రోజు అమ్మవారు కాత్యాయని అలంకరణలో భక్తులని అనుగ్రహించారు. అదేవిధం గా సాయంత్రం ప్రకార రథోత్సవం నిర్వహించడం జరిగినది. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్.శ్రీనివాస రెడ్డి , ఆలయ చైర్మన్ పి. వి.నాగార్జున రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి. వి.కుమార్ రెడ్డి లు పర్యవేక్షించారు

## యాగంటి దేవస్థానం దర్శించికున్న శ్రీ శైల దేవస్థానం చైర్మన్

బనగానపల్లె, అక్టోబర్ 16,పల్లెవెలుగు మండలం లోని యాగంటి, శ్రీ ఉమామహేశ్వర



స్వామివారి దర్శనార్థం శ్రీశైల దేవస్థానం చైర్మన్ శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు మరియు శ్రీశైల దేవస్థానం ఈఓ శ్రీ ఎం.శ్రీనివాసరావు విచ్చేయడం జరిగినది. ఈవో పాండురంగారెడ్డి చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం అందజేయడం జరిగినది.

# లక్కందిన్నె దాహార్తిపై కదిలిన యంత్రాంగం

**జేసీ నూరుల్ ఖమర్ ఆదేశాలతో రంగంలోకి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు**

**'పల్లె వెలుగు' కథనానికి తక్షణ స్పందన**

**రెండు రోజుల్లో తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని హామీ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మండల పరిధిలోని లక్కందిన్నె గ్రామంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిపై జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించింది. గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులపై 'పల్లె వెలుగు'లో వెలువడిన సమగ్ర కథనం అధికారులను కదిలించింది. ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించిన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ (ఐఏఎస్) సంబంధిత గ్రామీణ నీటి సరఫరా (=ఔ) విభాగం అధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించారు.

జేసీ ఆదేశాలతో శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ డివిజనల్ ఇంజినీర్ (ఐజు), అసిస్టెంట్ ఇంజినీర్ (ూజు) తదితర సాంకేతిక బృందం లక్కందిన్నె గ్రామానికి చేరుకుంది. గ్రామంలోని తాగునీటి సరఫరా




వ్యవస్థ, పైప్‌లైన్ లీకేజీలు, బోర్ల పనితీరును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సమస్య మూలాలను గుర్తించిన అధికారులు, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి మరో రెండు రోజుల్లో గ్రామానికి పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేస్తామని గ్రామస్తులకు



భరోసా ఇచ్చారు.

తమ గోడును పత్రికాముఖంగా వెలుగులోకి తెచ్చిన మీడియాకు, తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో పాటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సురక్షిత తాగునీరు కుళాయిల ద్వారా అందే వరకు అధికారులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## కవులు, కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం - బిసి రాజారెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 16, పల్లెవెలుగు






కవులు, కళాకారులను ప్రోత్సహించడమే శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ లక్ష్యం అని ఆ సంస్థ అధ్యక్షులు, పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక ఇంద్రజాలం, శ్రీ సాయి నటరాజ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... కొన్ని వేల సంవత్సరాల నుంచి రాజులు, చక్రవర్తులు ప్రజాస్వామ్యవాదులు, కళాపిపాసకులు ఎంతోమంది కవులు, కళాకారులను ఆదరించి ప్రోత్సహించేవారన్నారు. ప్రస్తుత కాలంలో వారిని ఆదరించేవారు రోజురోజుకు కనుమరుగై పోతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు కవులు కళాకారులను ఎంతగానో గౌరవించడంతోపాటు ఆదరించేవారన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ ప్రభావం వల్ల కవులు, కళాకారుల సభలకు ఆదరణ తగ్గిపోతుండడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. నియంతల పాలనను ఎదుర్కొని వారి దుర్మార్గాలను కళలు, కథల రూపంలో ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశాలు, రాష్ట్రాలకు ప్రజాస్వామ్యం తేవడంలో కవులు, కళాకారులదే ముఖ్యపాత్ర అన్నారు. ముఖ్యంగా ఒకప్పుడు రాయలసీమ కవులు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదన్నారు. అన్నమాచార్యులు, వేమన , పుట్టపర్తి నారాయణాచార్యులు, ప్రముఖ కవయిత్రి మొల్ల, కట్టమంచి రామలింగారెడ్డి లాంటి ఎందరో ప్రముఖులు జన్మించిన నేల రాయలసీమ అన్నారు. బుర్రకథ, పిచ్చి కుంట్ల కథ, కోలాటం, జానపదం వంటి వాటికి ఎంతో ప్రజాధరణ ఉండేదన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించే వారిని కూడా అప్పటి ప్రజలు ఎంతో ఆదరించేవారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్య, కళా రంగ సభలు నిర్వహించాలంటే చాలా వ్యయ ప్రయాసలతో పాటు ఖర్చులతో కూడుకున్న పని అన్నారు. కానీ శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి కవులు, కళాకారులు, సినీ నటులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ సాయి నటరాజ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో డాన్స్ మాస్టర్ డి చిన్నారెడ్డి బృందం వారిచే ఏర్పాటు చేసిన జానపద నృత్యములు, మహిషాసుర మర్దిని, కూచిపూడి నృత్యములు, లంబాడి నృత్యములు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో అరుణ భారతి సాంస్కృతి సంస్థ సభ్యులు గురుజి రామశేషయ్య, బలరామయ్య, జ్యోతిష్యం వెంకటరాముడు, బొబ్బల మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల సమయంలో వైసీపీ రౌడీయిజానికి పాల్పడుతోంది

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పుంగనూరు, రాయచోటి, తిరుపతి ప్రాంతాల్లో టీడీపీ నాయకులపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడటంపై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్రంగా మండిపడ్డారు. నామినేషన్ల సమయంలో వైసీపీ నేతలు రౌడీయిజానికి పాల్పడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. పదవుల్లో లేకపోయినా వైసీపీ నేతల తీరు మారలేదని, ఇప్పటికీ అదే దౌర్జన్యకర వైఖరిని కొనసాగిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా నామినేషన్ల సమయంలో టీడీపీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, గొడవలు సృష్టించడం వైసీపీ నేతల రాజకీయ శైలిగా మారిందని విమర్శించారు. వైసీపీ నేతల వ్యవహారశైలిపై ఎన్నికల సంఘం సీరియస్‌గా స్పందించాలని మంత్రి కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి భారీ మద్దతు ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలు వైసీపీ నేతల వ్యవహారశైలిని గమనించాలని, తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## శ్రీసరస్వతీదేవి గా దర్శనం ఇచ్చిన శ్రీ కాళికామాత



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవస్థానము నందు శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు శ్రీసరస్వతీ దేవి అలంకారంలో కొలువు తీరారు. అర్చకులు చంద్రశేఖర్ ఆచార్యులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబ ఇండ్ల దగ్గరకు బిందెసేవ నిర్వహించారు. సాయంత్రం మహిళా కమిటీ సభ్యులు కబడ్డీ పోటీలు, మ్యూజికల్ చైర్స్ లాంటి వినోదభరిత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చేరివచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అల్పాహారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, యువజన కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో మొదటి రోజు రెండువార్డులకు నామినేషన్లు దాఖలు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో మొదటి రోజు అయిన శుక్రవారం రెండు వార్డులకు నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. 16 వ వార్డుకు సంబంధించి అంబటి గోపాల్ రెడ్డి, 25 వ వార్డుకు సంబంధించి సింగారెడ్డి దామోదర్ రెడ్డిలు నామినేషన్ దాఖలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. మరో రెండు రోజులు నామినేషన్లకు గడువు ఉన్నందున అభ్యర్థులు నామినేషన్ దాఖలుకు సంబందించిన పత్రములు మరోమారు సరిచేసుకొని అభ్యంతరాలు ఎదుర్కొనకుండా సరిఅయిన పత్రములతో వచ్చి నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన తెలిపారు.



# ఆరవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు - మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి అక్టోబర్ 16:-



బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం సమీపంలో ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి



దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆరవ రోజు ఉత్సవాల్లో భాగంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు "శ్రీ మహాలక్ష్మి దేవి" అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈరోజు చతుస్థానార్చన, విశేష తిరుమంజనం, అర్చనారాధన, వేదపారాయణం, మూల మంత్ర జపం, శ్రీ సూక్త హవనం, సహస్ర దీపాలంకరణ సేవ, లలితా సహస్రనామ కుంకుమార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తిని వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమాలు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు , ధర్మకర్తల మండలి చైర్మన్ వి. ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేడుకల్లో ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా టీ వెంకటేశ్



బనగానపల్లె, అక్టోబర్ 16, పల్లెవెలుగు బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా టీ వెంకటేష్ అలియాస్ జేమ్స్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మార్చిలో జరిగిన ఎన్నికలలో అధ్యక్షతన స్థానంలో పోటీ చేశారు. ఇరువురికి సమానంగా ఓట్లు రావడంతో ఆరు నెలలు ఖాజా హుస్సేన్ , మిగతా 6 నెలలకు వెంకటేశం అధ్యక్షునిగా కొనసాగించేందుకు అప్పట్లో బారాసోసియేషన్ తీర్మానం చేసింది.ఇందులో భాగంగా మొదటి ఆరు నెలలు పూర్తి కావడంతో మిగతా ఆరు నెలలకు గాను టీ వెంకటేశం కొనసాగేలా తీర్మానం చేశారు. ఈ మేరకు వెంకటేశం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు పదవి బాధ్యతలు చేపట్టిన టీ వెంకటేశం మహిళా న్యాయవాది తులసిశ్వరమ్మ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ ను కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు టీ వెంకటేశం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి తాను నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు. జూనియర్ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నత అధికారులతో సంప్రదింపులు చేస్తానన్నారు .నూతన కోర్టు భవనం మంజూరుకు, సబ్ కోర్టు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. పలువురు న్యాయవాదులు వెంకటేశంకు అభినందనలు తెలిపారు

# ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్ బరిలో డి. నజీర్ అహ్మద్.

**-పార్టీ అవకాశం ఇస్తే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ.. లేదంటే,,,,,**

**-స్వతంత్రంగా బరిలోకి దిగుతా,,,,**

**-ఐదేళ్ల వైస్ చైర్మన్‌గా ప్రజాసేవ.. అంతకుముందు తండ్రి బషీర్ అహ్మద్ సైతం అదే పదవిలో సేవలు,,,,,**

**-రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుబంధం.. ప్రజల ఆదరణే తన బలమంటున్న నజీర్ అహ్మద్,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 17 ఎమ్మిగనూరు మున్సిపల్ చైర్మన్ పదవిని లక్ష్యంగా చేసుకుని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ నామినేషన్ దాఖలు చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాతోనే నామినేషన్ దాఖలు చేసిన ఆయన, పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే పార్టీ అభ్యర్థిగా చైర్మన్ పదవికి పోటీ చేస్తానని, సానుకూల స్పందన రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతానని మీడియా ముఖంగా స్పష్టం చేశారు. పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూనే, తన రాజకీయ నిర్ణయంపై స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. తమ కుటుంబానికి ఎమ్మిగనూరు పట్టణ రాజకీయాలతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని డి. నజీర్ అహ్మద్ తెలిపారు. గతంలో తన తండ్రి బషీర్ అహ్మద్ సైతం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా




పనిచేసి పట్టణ ప్రజలకు సేవలందించారని గుర్తుచేశారు. బషీర్ అహ్మద్ అంటే తెలియని వారు ఎమ్మిగనూరు పట్టణంలో ఉండరని పేర్కొంటూ, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తాను కూడా ఐదేళ్లపాటు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలందించానని వెల్లడించారు. తమ కుటుంబం రాజకీయాలను కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజలతో మమేకమై సేవలందించే వేదికగా భావిస్తోందని నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. దాదాపు 20 ఏళ్లకు పైగా తమ కుటుంబం ఎమ్మిగనూరు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటోందని తెలిపారు. తనకు పట్టణ ప్రజలతో సుదీర్ఘ అనుబంధం ఉందని, ప్రజల ఆదరణ, ఆశీస్సులే తనకు ప్రధాన బలమని ధీమా వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాతోనే నామినేషన్ దాఖలు చేశానని, తాను పార్టీకి కట్టుబడి ఉన్నానని నజీర్ అహ్మద్ పునరుద్ఘాటించారు. పార్టీ అధిష్ఠానం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే పార్టీ అభ్యర్థిగానే పోటీ చేస్తానని, లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, తాను కూడా ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో మున్సిపల్ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్న నజీర్ అహ్మద్ ప్రకటనతో, ఆయన అభ్యర్థిత్వంపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న అంశం ఎమ్మిగనూరు పట్టణ రాజకీయాల్లో చర్చకు దారితీసింది.

# భవిష్యత్తులో జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో పనులు చేయ్యాలి- మంత్రి బిసి

బనగానపల్లె, అక్టోబర్ 16, పల్లెవెలుగు భవిష్యత్తులో జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు



తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలనిరాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం పట్టణంలోని అవుకుమెట్ట జంక్షన్ ఆధునికీకరణ పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జంక్షన్ ఆధునికీకరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు

# సబ్ స్టేషన్ లలో మరమ్మతుల కారణంగా విద్యుత్కు అంతరాయం



బనగానపల్లె అక్టోబర్ 16, పల్లెవెలుగు సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఈరోజు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏ ఇ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. మండలంలోని బనగానపల్లె, పసుపుల మరియు పాతపాడు సబ్స్టేషన్ పరిధిలో గల రైతులకు మరియు విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా ఈరోజు అనగా 17.10.2026.తేదీన మూడవ శనివారం సబ్ స్టేషన్ లలో మరమ్మతుల కారణంగా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును. ముఖ్యంగా తెలియజేయడమేమనగా రైతులకు ఇవ్వవలసిన 9 గంటల ఉచిత విద్యుత్ ఉదయం 04:00 గంటల నుండి 09.00 గంటల వరకు, మధ్యాహ్నం 12:00 గంటల 16.00 గంటల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరు.

# నంద్యాల 51వ వార్డులో తెదేపా సమరశంఖం.

**-నామినేషన్ వేసిన వెంటనే జోరుగా ఇంటింటి ప్రచారం ప్రారంభం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీ 51వ వార్డు స్థానిక మున్సిపల్ ఎన్నికల పోరులో తెలుగుదేశం పార్టీ విజయ కేతనం ఎగరవేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రగతి శీల విధానాలతో, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెదేపా అధికారిక అభ్యర్థిగా తాటికొండ విజయ శుక్రవారం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఓన్ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా శుక్రవారం సాయంత్రం నుంచే వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారాన్ని హోరెత్తించారు.

బలమైన అండదండలు.. ప్రగతి సాధనలో ముందంజ: వార్డులో సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవలు అందిస్తూ, బలమైన నాయకునిగా గుర్తింపు పొందిన మామ తాటికొండ బుగ్గ రాముడు నిరంతర మార్గదర్శకత్వం విజయకు తిరుగులేని కొండంత అండగా నిలుస్తోంది. దీనికి తోడు నంద్యాల నియోజకవర్గ రూపురేఖలను మారుస్తున్న రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, ఆయన కుమారులు తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎమ్.డి.



ఫిరోజ్, ఎన్.ఎమ్.డి. ఫయాజ్ ల సంపూర్ణ సహకారం, మద్దతుతో వార్డులో ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా ముందంజలో ఉన్నాయి.

ప్రజల ఆశీస్సులతో వార్డును అభివృద్ధి పథంలోకి నడిపిస్తాం: తాటికొండ విజయ

ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి తాటికొండ విజయ మాట్లాడుతూ... వార్డు ప్రజల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. "మామ బుగ్గ రాముడు సేవలు, మంత్రి ఫరూక్ గారి సహకారం, ఫిరోజ్, ఫయాజుల నిరంతర ప్రోత్సాహంతోనే విజయం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. వార్డు ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, ఆశీస్సులతో 51వ వార్డును పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా, సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

వార్డు వ్యాప్తంగా తెదేపా గెలుపుపైనే తీవ్ర చర్చ! తాటికొండ విజయ ఇంటింటి ప్రచారానికి పర్యటించిన ప్రతి వీధిలోనూ, ప్రతి గడప వద్ద ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వార్డులో తాటికొండ కుటుంబానికి ఉన్న ప్రజాదరణ, మంత్రి ఫరూక్ అభివృద్ధి విజన్‌ను చూస్తుంటే 51వ వార్డులో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమైందని, పోటీ ఏకపక్షంగా మారిందని స్థానిక ప్రజలు, ఓటర్లు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాటికొండ మహేష్, వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని, తాటికొండ విజయ గెలుపు కోసం 'జై తెలుగుదేశం.. జై చంద్రబాబు' అంటూ విపరీతంగా ప్రచారం చేశారు.

# ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ తొలి నామినేషన్ దాఖలు

## 24వ వార్డు అభ్యర్థిగా బోయ రాజు నామినేషన్,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 17 ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 24వ వార్డు అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ బోయ బజారి కుమారుడు బోయ రాజు



తొలి నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో బోయ రాజు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ అనంతరం బోయ రాజు మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి కి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, 24వ వార్డులో ప్రజల మద్దతుతో విజయం సాధించి ఆ విజయాన్ని నాయకులకు బహుమతిగా అందిస్తానని బోయ రాజు తెలిపారు.

# మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవాంబ

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ మూర్తిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉభయ దారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అలంకారాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో వైభవంగా బిందెసేవ ఉత్సవం

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి బిందెసేవ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మూలా నక్షత్రం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కలశం లోకి ఆవాహన చేసి వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య బ్రహ్మచారులు అమ్మవారి కలశాన్ని నెత్తిపై పెట్టుకుని పట్టణంలోని ప్రతి ఆర్యవైశ్యుల ఇళ్ల వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ఉత్సవంలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు, ఆలువల చరణ్ బైసాని రవి నాగ ప్రదీప్ సాయిచరణ్ గోవిందరాజులు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com